క్లుప్తంగా

ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు స్టేజీ వద్ద ఆపాలి

ఎమ్మెల్యేకు విన్నవించిన నాయకులు



ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: మండల పరిధిలోని కర్కల్‌పహాడ్ గ్రామంలో రిక్వెస్ట్ బస్‌స్టేజీ వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఆపకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని సమీప గ్రామాల ప్రజలు, నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సమీప గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. కర్కల్‌పహాడ్ రిక్వెస్ట్ బస్‌స్టేజీ వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపక పోవడంతో కర్కల్‌పహాడ్‌తో పాటు ఎక్వాయిపల్లి, మర్రిపల్లి, చరికొండ, ముద్విన్, పల్లె చెలకతండా, వాస్‌దేవ్‌పూర్, గోవిందాయిపల్లి, బాలాజీనగర్, నార్లకుంట తదితర పది గ్రామాల ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. బస్సులు ఆపితే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యవసాయదారులు, కూరగాయల విక్రేతలు, వ్యాపారులు త్వరగా, కల్వకుర్తి, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు, రాక పోకలు సాగించేందుకు వీటుందని ఎమ్మెల్యేకు వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కల్వకుర్తి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారని ఆయా గ్రామాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్‌గౌడ్, రఘుపతి, మోమిన్, పాండు, వెంకటేశ్, జగన్, శేషు తదితరులున్నారు.

అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయండి

ఎంపీడీఓ శ్రీకాంత్

తలకొండపల్లి: ఓటర్ జాబితాలో అభ్యంతరాలుంటే ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓ శ్రీకాంత్ అన్నారు. ఇప్పటికే పంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసినట్లు శనివారం ఎంపీడీఓ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించారు. ఓటర్ లిస్టులో ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అధికారులు సూచించారు. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వరకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి



సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఎం శ్రేణులు

యాచారం: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా మంతన్‌గౌరెల్లి గ్రామంలో సీపీఎం శ్రేణులు శనివారం సభ ఏర్పాటు చేశారు. గ్రామ చౌరాస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీతారాం ఏచూరి తన జీవిత కాలం మొత్తం పేద ప్రజల కోసమే కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తావునాయక్, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయండి

మాడ్గుల: సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫిర్యాదు చేయాలని సీఐ జగదీశ్ అన్నారు. కోల్కులపల్లి గ్రామానికి చెందిన శిరీష ఇటీవల ఫోన్ పోగొట్టుకుంది. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. రికవరీ చేసిన పోలీసులు శనివారం బాధితురాలికి అందజేశారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆమనగల్లు సీఐ బి.ప్రమోద్‌కుమార్ అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం గొప్ప విషయమన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం లయన్స్ క్లబ్ సభ్యులు ఉప్పల రాములు తండ్రి జంగయ్యయాదవ్ స్మారకార్థం వీల్స్ ఆన్‌మీల్స్ పేరిట ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. ఆమనగల్లు లయన్స్ క్లబ్ మూడున్నర దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో నిస్వార్థంగా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకోసం వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన చెప్పారు. నేత్రదానాన్ని ఉద్యమంగా తీసుకుపోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పీఆర్‌ఓ పాషా, జిల్లా చైర్మన్ చంద్రశేఖర్, నటరాజ్‌యాదయ్య, సభ్యులు కొర్వి వెంకటయ్య, కొండల్‌రెడ్డి, పాండురెడ్డి, ఎంగలి బాలకృష్ణ, ఉప్పల రాములు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలు ఎప్పుడో..?

- పల్లెల్లో తగ్గిన హడావుడి
- కులగణన తర్వాతే స్థానిక పోరు
- గ్రామాల్లో ఓటర్ల జాబితా ప్రదర్శించిన అధికారులు
- ఆచితూచి అడుగులేస్తున్న ఆశావహులు



యాచారం పంచాయతీ కార్యాలయం

యాచారం: పల్లెల్లో రాజకీయ వేడి క్రమంగా తగ్గుముఖం పట్టింది. రాష్ట్ర ప్రభుత్వం కుల గణనకు సై అనడంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరగవనే విషయం తెలిసిపోయింది. మొదట సర్పంచ్ ఎన్నికలు, జరుగుతాయని.. పాత రిజర్వేషన్లే ఉంటాయని భావించిన ఆశావహులు కాళ్లకు గజ్జలు కట్టుకుని ఓటర్లను ఆకర్షించే పనిలో మునిగిపోయారు. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు నానా తిప్పలు పడ్డారు. తీరా సర్కార్ ఇప్పట్లో ఎన్నికలు జరగవనే సంకేతాలు ఇవ్వడంతో ఆశావహుల ఆశలపై నీరు చల్లినట్లయింది. ఈ ఏడాది జనవరి 24తో సర్పంచ్‌ల కాల పరిమితి, జూలై 4న ఎంపీటీసీల కాల పరిమితి ముగిసింది. సర్పంచ్‌ల ఎన్నికలు వెంటనే పెడతారనే ఆశలు ఉన్నప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ ఆ విధంగా ముందుకు వెళ్లలేదు. ఆ తర్వాత ఎంపీటీసీల పదవీకాలం గడువు ముగిసిపోవడంతో ఏ ఎన్నికలు ఇప్పట్లో జరగవనే భావన ప్రజల్లో ఏర్పడింది. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు వెను వెంటనే ఉంటాయని భావించి మండల పరిధిలోని నందివనపర్తి, నక్కర్తమేడిపల్లి, యాచారం, గునుగల్, చింతుల్ల, గడ్డమల్లయ్యగూడ, మాల్, నల్లవెల్లి, చింతపట్ల తదితర గ్రామాల్లో ఆశావహులు నానా హంగామా చేశారు. రూ.లక్షలాదిగా ఖర్చు చేసి ప్రజలను మచ్చిక చేసుకునే యత్నం చేశారు. తీరా ఎన్నికలు ఇప్పట్లో జరగవనే సమాచారంతో ప్రజలను పట్టించుకోవడం మానేశారు.

24 గ్రామాల్లో ఓటర్ల జాబితా ప్రదర్శన

కుల, గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని అంటూనే ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితాను ప్రకటించింది. యాచారం మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం పంచాయతీ అధికారులు ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. ఈ నెల 21 వరకు పంచాయతీల్లో ఓటర్ల జాబితాపై అభ్యంతరాల కోసం ఉంచుతారు. ఓటర్ల జాబితాలో ఎవైనా ఓటర్ల పేర్ల తప్పులు, ఇంటి పేర్లు, కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే వార్డులో ఉండకపోవడం, తదితర సవరణలకు

24 పంచాయతీల్లో జనాభా	
స్త్రీలు	24,253
పురుషులు	24,241
మొత్తం	48,494

జాబితాను ప్రకటించారు. సవరణకు అభ్యంతరాలు ఇస్తే ఎన్నికల అధికారులు ఓటర్ జాబితాను సరిచేస్తారు. ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేవంటూనే ఎన్నికల నిర్వాహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తుండడంతో రాజకీయ పార్టీల్లో అయోమయం నెలకొంది. స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావహులు ఓటర్ల జాబితాపై దృష్టి పెట్టి తమకు అనుకూలమైన వారి పేర్లను పరిశీలించి సవరణల కోసం దరఖాస్తులు పెడుతున్నారు.

భారంగా పంచాయతీ పాలన

జనవరి 25 వ తేదీ నుంచి సర్పంచ్‌లు, జూలై 4 నుంచి ఎంపీటీసీ సభ్యులు లేకపోవడంతో గ్రామాల్లో పరిపాలన కుంటుపడింది. ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించినా వారు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి. దీనికి తోడు గ్రామ పంచాయతీల్లో నిధుల కొరతతో ప్రత్యేకాధికారులకు పాలన కష్టంగా మారింది. బోనాలు, వినాయక చవితి పండుగలు, వచ్చే రోజుల్లో దసరా, దీపావళి తదితర పండుగల సందర్భంగా గ్రామాల్లో తాగునీటి, డ్రైనేజీ పనులు, వీధి లైట్లు వేయడం తదితర పనులకు రూ.లక్షల్లో ఖర్చు చేయాల్సి ఉంటుంది. మేజర్ పంచాయతీలైన యాచారం, గునుగల్, నందివనపర్తి, నక్కర్తమేడిపల్లి, కొత్తపల్లి, చింతుల్ల తదితర గ్రామాల్లో నెలకు రూ.లక్షల్లో ఖర్చు చేయాల్సి ఉంటుంది. పంచాయతీ సిబ్బందికే ఒక్కో గ్రామంలో రూ. లక్షలాది



యాచారం ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ల జాబితాను ఏర్పాటు చేస్తున్న అధికారులు

నిధులు ఖర్చు అవుతాయి. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆశించిన నిధులు మంజూరు కాకపోవడంతో తప్పని పరిస్థితిల్లో ప్రత్యేకాధికారులు అప్పులు చేసి పాలన చేయాల్సిన దుస్థితి వచ్చింది.

వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదు



స్థానిక సంస్థల ఎన్నికలను సర్కార్ సకాలంలో నిర్వహిస్తే బాగుండు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలోనే కుల గణన చేపడతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేసి సకాలంలో సర్పంచ్, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలకు మేలు జరిగేది. ఎన్నికలతో సంబంధం లేకుండానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తే సమస్య ఉండదు. పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు సైతం వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదు.

– కొప్పు సుకన్య, మాజీ ఎంపీపీ



కడ్తాల్: చల్లా నర్సింహా రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

చల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ బలోపేతం

పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డీసీసీ అధ్యక్షుడు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి నిరంతరం శ్రమించాడని పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో చల్లా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు నగరంలోని చల్లా నర్సింహారెడ్డిని ఆయన నివాసంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు బీచ్యానాయక్, ప్రభాకర్‌రెడ్డి, జగన్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతినాయక్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, నాయకులు జహంగీర్ బాబా, జహంగీర్‌అలీ, ప్రభు, లక్ష్మయ్య, వినోద్, లక్ష్మణ్ నాయక్, జవహర్‌లాల్, శ్రీకాంత్, శ్రీను, సాయిలు, లింగం తదితరులున్నారు.



మంచాల: చల్లాను సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి

శుభాకాంక్షల వెల్లువ

యాచారం: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డికి శనివారం పలువురు కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ యాచారం అధ్యక్షుడు మస్కు నర్సింహాతో పాటు పలువురు నాయకులు కలిసి సన్మానించారు.

డీసీసీ జన్మదిన వేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్

మంచాల: డీసీసీ అధ్యక్షుడు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకల్లో మంచాల పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు. శనివారం చల్లా నివాసంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండల మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఎం.డీ.వాజీద్ పాల్గొన్నారు.



యాచారం: నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నర్సింహ

మౌలిక వసతుల కల్పనకు కృషి



స్వచ్ఛత హీ సేవ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్: మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆయన రాగన్నగూడ, ఇంజాపూర్‌లో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధారెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. టీయూఎఫ్ఐడీసీ రూ.7.30కోట్ల వ్యయంతో చేపట్టనున్న ట్రంక్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంజాపూర్‌లో రూ.4.63 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్ గౌడ్, కమిషనర్ అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మాధవి, శ్రీలత, మంగమ్మ, ఉదయశ్రీ, హరిత, అనురాధ, ఐలయ్య, రవీందర్‌రెడ్డి, శివలింగంగౌడ్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి రామేశ్వర వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం సభావట్ పద్మారమేశ్‌నాయక్ దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ ప్రత్యేక పూజలు, గిరి ప్రదక్షిణ ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ చైర్‌పర్సన్ లీలా లక్ష్మారెడ్డి, పారిశ్రామికవేత్త లక్ష్మారెడ్డి, నాయకులు బిక్కునాయక్, నర్సింహ, రామకృష్ణ, రాజుగౌడ్, వెంకటేశ్, భరత్‌యాదవ్, కృష్ణయ్య, శ్రీను, రవి, నర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి, సూర్యానాయక్, పత్యానాయక్ తదితరులున్నారు.



హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వర్‌రావు

ఆమనగల్లు: ఆచార్య దేవో భవ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నగరంలోని పీబీఆర్ కన్వెన్షన్ హాలులో శనివారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ పరిధిలోని ఉపాధ్యాయులు మురళీధర్‌రెడ్డి, అబ్దుల్ రహీం, సుదర్శన్‌రెడ్డి, విష్ణుమూర్తి, కిరణ్మయి, అరుణను లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ డి.కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, జిల్లా చైర్మన్‌లు కండె ఓంకారం, లింగయ్య, జూలూరి రమేశ్, మిట్టపల్లి అంజయ్య, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి మహేశ్, కోశాధికారి నర్సింహ, పీఆర్‌ఓ పాషా, సభ్యులు గుర్రం పాండయ్య, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన నియమాలు తప్పనిసరి

మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి సూచించారు. శుక్రవారం ఆమె ఏసీపీ కేపీవీ రాజుతో కలిసి తులేకలాన్ గ్రామంలో పర్యటించారు. అనంతరం వైఎస్సార్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేశ్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీసీపీ సునీతారెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా పోలీసుల సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తండాలో..

మంచాల: వినాయక నిమజ్జన కార్యక్రమాలు అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా నిర్వహించుకోవాలని మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి సూచించారు. శనివారం ఆమె మండల పరిధిలోని ఎల్లమ్మ తండాలో ఏర్పాటు చేసిన గణపతి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పండుగలు ప్రజల్లో మార్పు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీ రాజు, మంచాల సీఐ బాబ్యానాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, స్థానిక యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం రూరల్: తులేకలాన్‌లో హారతికి మొక్కుతున్న డీసీపీ సునీతారెడ్డి, ఏసీపీ రాజు



మంచాల: ఎల్లమ్మ తండాలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద డీసీపీ సునీతారెడ్డి తదితరులు



ఇబ్రహీంపట్నం రూరల్: ఎల్మినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..



ఇబ్రహీంపట్నం: పవన్‌పురి కాలనీలో శివాజీ బాలల సంఘం ఆధ్వర్యంలో..



ఇబ్రహీంపట్నం: నవ భారత్ యూత్ వినాయక మండపం వద్ద నేతలు

గణపతి.. భక్తుల పబ్బతి

గల్లీ గల్లీకి గణేశ్ మండపాలు.. ఊరూరా గణపతి పాటలు మార్మోగుతున్నాయి. కళ్లు చెదిరే సెట్టింగ్స్‌తో బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేసుకుని పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆటపాటలు, భజనలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి.

– ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం జోన్ బృందం



కడ్తాల్: మైసిగండి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మంచాల: గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు



కడ్తాల్: మైసిగండి బడా గణేశ్ వద్ద సీఐ శివప్రసాద్‌ను సన్మానిస్తున్న శ్రీనివాస్‌గౌడ్



మాడ్గుల: విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం